# దురాశ పట్ల క్రైస్తవుల పోకడ

## Christians' Tendency to Lust

గ్రంథము: యాకోబు 1:13-15.

### A. ఉపోద్ఘాతము

పత్రికను "మొదటి నుండి చివరివరకు" చదువునప్పుడు, మన మనస్సులు చురుకుగా దానిలో పనికలిగియుండాలని పత్రిక చదివేపని కోరుకొంటుంది. మనము అసలు గ్రహీతలము కానప్పుడు, అలాంటి సందర్భాలలో ఇది ముఖ్యమైన వాస్తవం. అసలు గ్రహీతలతో మన జీవితాలు పోల్చుకొన్నప్పుడు, మన శ్రద్ధ యొక్క అవసరతను ఇదెంతో ఎక్కువ శక్తివంతం చేస్తుంది. వారు యాకోబు పత్రిక పొంది నప్పుడు ఏ స్థాయిలో ఉన్నారో, మనము క్రైస్తవులముగా ఆ స్థాయిలో ఉండాలి. అతడు క్రొత్త సిద్ధాంతాలు బోధించుటకు వ్రాయలేదు. అతడు క్రైస్తవుల దైనందిన జీవితములో ఎదురయ్యే అనేక సమస్యల గురించి వ్రాశాడు.

యాకోబు పరిచయం చేసిన సంగతులు అసలు గ్రహీతలు మనకంటె స్పష్టంగా అర్థం చేసికొనిన సందర్భములో మన పఠనం క్లిష్టమవవచ్చును. గ్రహీతలు ఎలా ఆలోచించాలని అతడు ఎదురు చూచాడో అలాగే మన మాలోచించవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు, "శోధింపబడినప్పుడు-నేను దేవునిచేత శోధింపబడుచున్నానని అనకూడదు" అని యాకోబు ప్రకటించినప్పుడు, మనం ఇలాంటి (క్రింది) ప్రశ్నలు అడగాలి:

ఈ పత్రికలో ఈ ఉద్దేశాన్ని ఇక్కడే యాకోబు ఎందుకు జొప్పించాడు?

అతడేదైనా ప్రత్యేక పరిస్థితిని ఎరిగియున్నాడా లేక సాధారణం చేస్తున్నాడా? అని మనమడగాలి.

ఆ సమయము, ఆ స్థలము యొక్క సంస్కృతికి సంబంధించిన సమస్యా లేక ఇది మానవులలోని బలహీనతా?

లేఖనాల యొక్క ప్రతి విభాగములో వీటి జావాబులు కనుగొనుటకు మనము ఎదురు చూడకూడదు. వేదాంతాలు, నైతిక విలువలు మరియు క్రైస్తవ అభ్యా సములపై విశ్వాసము కలిగిన క్రైస్తవులకు యాకోబు వ్రాస్తున్నాడు; లేకపోతే, అతడు పత్రికను "విశ్వాసపరీక్ష"తో ప్రారంభించడు. దయచేసి "యాకోబు పత్రిక చదువుట" అను పరిచయ పాఠాన్ని మరొక్కసారి చదవండి. డి. పాయింట్ చూడండి; "యాకోబు ద్వారా చెప్పబడిన బోధలు గ్రహీతలు అర్థం చేసికొనినారని అతడనుకొనినాడు."

గ్రంథకర్త యొక్క ఆలోచనా సరళిని అనుసరించుటకు మనము కష్టపడు తుండుట వలన, వాక్యమును గూర్చి ఆలోచించదగిన ప్రశ్నలు అడగాలి: "ఓర్పును వృద్ధి చేయుటకు ఫలితం ఎదురు చూడబడిన చోట, క్రైస్తవ విశ్వాసమును పరీక్షించుటపై యాకోబు ఇంకా పనిచేస్తున్నాడా?" క్రైస్తవుల శోధనలు ఓర్పును పుట్టించని సందర్భములలో, కొందరు ఇది అన్యాయం!" అని అరుస్తారు. హింస యొక్క మూలాన్ని వారు ప్రశ్నించవచ్చును. కొందరు" దేవుడు సంఘసభ్యులను చెడుతో శోధిస్తాడా? అని అడిగిఉండవచ్చును. దేవుడు అనారోగ్యకర పరీక్షా అభ్యాసాలకు మూలం కాదు అని యాకోబు వారికి, మనకు కూడ నమ్మిక కలిగిస్తున్నాడు. కొరింథులోని దేవుని సంఘ సభ్యులకు కూడ అపొస్తులుడైన పౌలు ఇలాంటి నమ్మికే ఇచ్చాడు:

> *తాను నిలుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను. సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరేదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింపగలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధిపబడనియ్యడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించు కొను మార్గమును కలుగజేయును*
>
> *1 కొరింథీ. 10:12, 13*

మనమెదుర్కొనే "విశ్వాస పరీక్ష"లన్నీ ఓర్పును పుట్టించవని అనేక మంది క్రైస్తవులు వెంటనే ఒప్పుకొంటారు. మనకెక్కడ ఓర్పులేదో ఆ సందర్భములలో మనలను మనం పరీక్షించుకొనవలసిన అవసరం ఉంది, ఓర్పు మనలో దాని క్రియను కొనసాగింపనిచ్చుటలో మన పొరపాటు యొక్క మూల కారణం ఏమిటో మనం తెలిసికొనవలసిన అవసరంఉంది. ఓర్పును వృద్ధి పరచుటలో నా పొరపాటు అంతర్గత సమస్య లేక బాహ్య సమస్యా? అని మనం ప్రశ్నించుకోవాలి. సమస్య యొక్క మూలం బయటినుండి వస్తున్నట్లయితే, కొన్ని శోధనలు వాటి స్వభావములో చెడ్డవని మనం ముగింపునకు రావచ్చును. ఈ పాఠము కొరకైన వాక్యము యొక్క అధికారము అది తప్పు ముగింపు అయిఉంటుందని చూపిస్తుంది. ఎందుకో యాకోబు వివరిస్తున్నాడు.

### B. పాఠము. శోధనలకు మూలము

ఈ పత్రికలో యాకోబు ఈ అంశాన్ని ఇక్కడే ఎందుకు పరిచయం చేశాడు అని మనం ఆలోచించవలసిన అసవరం ఉంది. ఇదెలా పనిచేస్తుంది? గ్రంథకర్త తన ఆలోచన సరళిని మార్చాడా? లేకపోతే, ముందు మరియు తరువాతి ఆలోచనలకు ఈ వాక్యం ఎలా సంబంధం కలిగి ఉంది? ఇది 2-4 వచాలలోని శోధనలకు సంబంధం కలిగి ఉందని మనం నమ్ముదాము. శోధనలు అను మాటకు తర్జుమా చేయబడిన గ్రీకు మాట peirazo. హెబ్రీ. 2:18లో అదే మాట రెండుసార్లు వాడబడినది. మనము శోధింపబడినప్పుడు, క్రైస్తవులమైన మనము శోధన సహించుట నేర్చుకొనుట కొరకు యేసు శోధింపబడినప్పుడు సహించాడు.

శోధింపబడినప్పుడు క్రైస్తవులు పాపముచేయగలరు కాని యేసు పాపముచేయ లేదు. దేవుడు ఎవనిని కీడువిషయమై శోధింపడని యాకోబు చెప్పాడు; అయినప్పటికి, దేవుడు క్రైస్తవుల కొరకు శోధనాభ్యాసాలు ఉపయోగిస్తూ ఉంటాడు. హెబ్రీ గ్రంథకర్త దేవుడు అబ్రాహామును శోధించినట్లు వ్రాశాడు (11:17). "శోధనకు" గ్రీకు మాట peirazo తర్జుమా చేయబడిన ఇతర లేఖనాలు చూడండి (మత్తయి 4:1; 19:3; 22:18, 35; 1 కొరింథీ. 10:13; 1 థెస్స. 3:5)

యాకోబు పత్రిక గ్రహీతలలో కొందరు వారి "విశ్వాస పరీక్ష" అభ్యాసములో తప్పిపోయి ఉండవచ్చును. వారు కీడు విషయమై శోధింపబడుతున్నామని (1:13) చెబుతూఉండి ఉండచ్చును, సంగతి ఇదైనట్లయితే, వారి "విశ్వాస పరీక్ష" తప్పి పోవుటలో నిజమైన మూలాన్ని గుర్తించుటకు, యాకోబు వారికి సహాయము చేయ ప్రయత్నిస్తూ ఉండి ఉండవచ్చును. దేవుని ప్రణాళికలో సమస్యలేదని అతడు గ్రహీతలకు నమ్మిక కలిగిస్తున్నాడు. ఒకని విశ్వాసం పరీక్షింప బడినప్పుడు, ఓర్పు పుడుతుంది. అలా జరగనట్లయితే, సమస్య క్రైస్తవునిలో ఉంటుంది కాని పరీక్ష అభ్యాసము యొక్క కార్యక్రమములో లేదు. శోధన యొక్క మూలాన్ని గురించి "మోసపోకుండటకు," ఈ వాక్యం క్రైస్తవులకు సహాయం చేయుటకు పనిచేస్తుంది (1:16).

"సమస్య బయట ఉందని మనము ఆలోచించినట్లయితే, అది మన సమస్యలో అతి తీవ్రమైన భాగం అవుతుంది" అని చెప్పబడినది. నేడు కొంతమంది క్రైస్తవులు, కొన్ని దేవుని పరీక్షలకు తప్పిపోవచ్చును. మనలను మనం పరీక్షించుకోవలసిన అసవరం ఉంది. మన విశ్వాసము యొక్క బలము, ఆధారము/మూలము చాలినంత ఉండకపోవచ్చును. లేఖనముల యొక్క వెలుగులో మన నిరీక్షణను సరిచూచుకొనవలసిన అవసరం ఉంది.

మన "విశ్వాస పరీక్ష"ను తప్పిపోవుటకు మరొక కారణాన్ని యాకోబు పరిచయం చేశాడు. అతడు "దురాశ పట్ల మన పోకడ"ను గూర్చి హెచ్చరించాడు. క్రైస్తవులు "క్రీస్తునందు" ఉన్నప్పటికి, ఇంకా ఆదామునందు" ఉన్నారు (1 కొరింథీ. 15:47- 49). మన ఆత్మలు ఆదాము మాదిరి శరీరాలను విడచిపెట్టువరకు దురాశ పట్ల మన పోకడ మనలో కనిపిస్తూనే ఉంటుంది; కాబట్టి, మన దురాశలకు మనం ఏర్పాటులు చేసికొనకూడదు (రోమా 13:14). శక్తివంతముగా ముంచెత్తు తున్నా ఈ చెడును మనము నిద్రావస్థలో ఉంచాలి. "ఆదామునందు" విశ్వాస పాత్రులైన క్రైస్తవుల యొక్క తీవ్ర సమస్యకు చివరి జవాబు అమర్త్యత (రోమా 2:7, 10 చూడు). ఏడవ వచనములో ఉన్న "అక్షయత" అను మాట పదవ వచనములో "సమాధా నమని" మార్చబడుట గమనించుము. మనం మన నూతన దేహాలు పొందే వరకు చెడుపై మంచిని ఎన్నుకొనే పనిలో మనం ప్రయాసపడుతుంటాము (1 యోహాను 3:2). ఆదాములాంటి దేహాలలో మనం నివసించుట వలన, క్రిందివ్వబడిన "చేయతగినవి మరియు చేయతగనివి," దురాశపట్ల మన పోకడ యొక్క తీవ్ర సమస్యను మరి కొంత చైతన్యవంతం చేస్తాయి (1 కొరింథీ. 15:22).

1. మన దురాశ కొరకు ఏర్పాట్లు చేయుట (యాకోబు 1:14).
2. క్రీస్తును ధరించుటలో తప్పిపోవుట (రోమా 13:14).
3. లోక జ్ఞానము ద్వారా అభివృద్ధి చెందిన మతమును అవలంభించుట (కొలొస్స. 2:20-23).
4. మోషే ధర్మశాస్త్రములాంటి చట్టము క్రింద నీతిమంతులుగా తీర్చబడుటను సాధించుటకు ప్రయత్నించుట (రోమా 7:7-10).
5. మన నోటికి "బిగుతైన కళ్ళెము" పెట్టటలో తప్పిపోవుట (యాకోబు 1:26; 3:6).

మనస్సులో ముందు ఆలోచనలతో, చదువుటకు పత్రికపొందిన క్రైస్తవులు ఎలా అర్థం చేసికొనవలెనని యాకోబు ఎదురు చూచినాడో, అలాంటి అర్థంతో గ్రంథమును చదువుటకు మనకు ఏ సమస్య ఉండకూడదు. తన సందేశమును వారెలా అర్థం చేసికొనవలెనని అతడెదురు చూచినాడు? దయచేసి క్రింది విషయములు ఆలోచించండి:

13.వ. వచనము. "శోధింపబడినప్పుడు." దయచేసి గమనించండి యాకోబు శోధింపబడితే, అని చెప్పలేదు కాని శోధింపబడినప్పుడు అని చెప్పాడు (2 తిమోతి 3:12). దేవుని కుమారులను అభివృద్ధి పరచుటలో దేవుని ప్రణాళిక "విశ్వాస పరీక్ష" ను కోరుతుంది. (హెబ్రీ. 12:8). "లోబడు" అను శీర్షిక క్రింద, పేతురు తన మొదటి పత్రికలో మనకు చాలా ఉదాహరణలు ఇచ్చాడు (చూడు 1 పేతురు 2:14, 20, 21; 3:1, 7, 9). ఈ పరీక్ష యొక్క ఉద్దేశము, యేసుక్రీస్తు బయలుపరచబడినప్పుడు మన విశ్వాసము "యోగ్యమైనదిగా, మరియు మెప్పు, మహిమ, ఘనత, ఫలితాన్నిచ్చే దిగా ఉండేలా జాగ్రత్త పడటం (1 పేతురు 1:7). దేవుడు ప్రతి మానవునిలో మెప్పు, మహిమ, ఘనత అను అవసరతలు ఉండునట్లు సృష్టించాడు. ఇవి మన నిత్య "ఆత్మ" యొక్క అవసరతలు. అవి మంచి, ఆరోగ్యకరమైన కోరికలు; అయినప్పటికి, తృప్తి పరచుకొను మన ప్రణాళిక మరణం తరువాత జీవితానికి కలుపబడాలి. ఈ సహజ కోరికలు తృప్తిపరచబడుటకు మన నిరీక్షణను గురించి, క్రైస్తవులు "చెప్పనశక్య మును మహిమాయుక్తమునైన సంతోషము" కలిగియున్నారు (1 పేతురు 1:8, 9; యాకోబు 1:2). ఈ కోరికలు దేవుని చిత్తాన్ని అనుసరించి ఉంటాయి (యాకోబు 1:12). ఇదీ మన విశ్వాసం, యేసుక్రీస్తు రాకముందు అది యోగ్యమైనదని తెలిసికొనవలెను. మనలో అన్నీ సరిగా ఉన్నట్లయితే, అవి ఓర్పును పుట్టిస్తాయి (రోమా 5:3-5). ఆరోగ్య కరమైన సహజ కోరికలను అంశము మన ధ్యానం యొక్క తరువాత పాఠమైన యాకోబు 1:16-18లో పూర్తిగా చర్చించబడుతుంది.

14. వ. వచనము. మనలను తన స్వరూపములో సృష్టించినందున మానవ జీవితాలలో దేవుడు "లోనున్నాడు" (input) (యాకోబు 3:9). దేవుడు మనలను ఎందుకు, ఎలా సృజించాడను టను గూర్చి యేసు మనకు సత్యాన్ని తెలిపాడు (యోహాను 14:6; యాకోబు 3:17, 18). మన సహజ అవసరతల కొరకు యేసు జీవనియమాలు ఒక ప్రణాళికను అందిస్తాయి; అవి తృప్తిపొందుట లేక నిరీక్షణ కలిగి ఉండుట నుండి వచ్చిన శక్తిని సంపూర్ణంచేస్తాయి (రోమా 13:14). క్రైస్తవులు సంపూర్ణులు, ఏవిషయములోను కొదువలేనివారునై" యుండుటలో ఈ విధంగా ఓర్పు దాని క్రియను చేస్తుంది (యాకోబు 1:4). ఆదాము హవ్వలు నిబంధను మీరుట వలన సాతానుకు మానవ జీవితాల లోనికి "లోనుండు" (input) (లేక చొరబడుటకు) సాధ్యమవుతుంది. వారు మంచి, చెడులు ఎరిగిన వారైనారు (ఆది. 3:22; రోమా 5:12). దేవుడు మన కిచ్చిన అవసరతలను తృప్తిపరచుకొనుటను గూర్చి ఏది మంచో ఏది చెడో ప్రజలందరూ ఎరుగవలసిన అవసరం ఉంది. మన సహజ కోరికలను తృప్తిపరచుకొనుటకు సాతా నుడు అనేక ప్రణాళికలు ఇవ్వజూపుతాడు; అయినప్పటికి, "వాడిలో సత్యమే లేదు." (యోహాను 8:44). వాడి ప్రణాళికలు తాత్కాలికముగా ఒక అవసరతను తృప్తిపరచ వచ్చును కాని మిగతా వాటిని భంగపరుస్తుంది. లేక వాడు తృప్తి పొందలేనటువంటి మార్గాలను ఇవ్వజూపవచ్చును.

ప్రజలందరూ సహజ అవసరాలను తృప్తిపరచుకొనుటకు ఒక స్థాయికి చేరు కొనుటకు ప్రయత్నిస్తారు. యేసు సత్యాన్ని ఇస్తాడు. దేవుడు మానవులను సృజించిన పద్ధతిలోనే ప్రజలు తృప్తిని పొందాలి, సాతానుడు అనేక ఇతర మార్గాలను ఇస్తాడు. "ఇతర మార్గాలు," యేసు అందించిన జీవిత వెలుగు నుండి ప్రజలను బయటకు లాగుతాయి. క్రైస్తవులను సత్యం నుండి బయటకు లాగుటకు అబద్ధాలు సాతానుని యొక్క ఆయుధాలు. తృప్తిని పొందుటకు, అసత్యమైన, నిరోధింపబడిన మార్గాలలో "పదే పదే ప్రయత్నిస్తే," ప్రజలలో దురాశ ఏకమైపోతుంది. దురాశ గ్రీకులో epithumia అను మాట నుండి తర్జుమా చేయబడినది. దాని అర్థం 'నిషేధింపబడిన దాని కొరకు ఆశపడుట!' దురాశ తృప్తిపరచబడదు. బయటకు లాగబడిన క్రైస్తవుల స్థితిని సూచిస్తూ యాకోబు "మరులు కొల్పబడి" అను మాటను జతచేశాడు. దీనికి గ్రీకు మాట deleazo దీని అర్థం, వలలో వేసికొను, మోసపుచ్చు, మరులు కొలుపు.

15. వ. వచనము. "దురాశ గర్భము ధరించి." గర్భము ధరించుట అను మాట గ్రీకు మాటయైన sullambano నుండి తర్జుమా చేయబడినది. దీని అర్థం బలత్కారముగా పట్టుకొను, లేక కొక్కెమునకు తగిలించు. మరో విధంగా, క్రైస్తవుడు చట్టవిరుద్ధమైన చక్రములో ఉన్నప్పుడు "కొక్కెమునకు తగిలించబడతాడు," వారి అవసరతల కొరకైన తృప్తిని వారు పొందలేక పోయారు; అయితే, వారి భంగపాటులో ప్రయత్నిస్తూ, విఫలమవుతూ ఉంటారు. ఇది పాపము. ఆజ్ఞాతిక్రమమే పాపము (1 యోహాను 3:4). వారు మారుమనస్సు పొందినట్లయితే, వారు తిరిగి తీసికొని రాబడతారు (యాకోబు 5:19, 20; హెబ్రీ. 6:4-6). వారు మారుమనస్సు పొందకపోతే, పాపము వారిలోదాని పనిని సంపూర్తి చేస్తుంది. ఆత్మీయ మరణం పాపము యొక్క పని (1 కొరింథీ. 15:56). మరణమంటే, క్రీస్తునందలి కృపా సత్యము నుండి వారు బయటకు లాగివేయబడుట.

యేసు రక్తము, శుద్ధిజేయగల దాని శక్తి యందలి విశ్వాసము ద్వారా లోకములోని మనిషిని పాపము మరియు మరణము నుండి రక్షించగలదు; అయినప్పటికి, అదే ప్రజలు దేవుని కుమారులు, కుమార్తెలుగా అభివృద్ధిచెందుటకు దేవుడు మనలను ఎందుకు, ఎలా సృజించాడు అను బోధలు దానికి అవసరమైయున్నవి (అపో. కార్య. 4:12; 2 కొరింథీ. 6:18). దీనినే పేతురు "రక్షణ విషయ ములో ఎదుగునిమిత్తము" 1 పేతురు 2:2 అన్నాడు. ఒక క్రైస్తవుడు, అతను/ఆమె "మెప్పు, మహిమ, ఘనత" కొరకు తృప్తిపొందు నిరీక్షణ పొందనంతవరకు రక్షణలో ఎదగలేరు. బహుశా, మనం మన భౌతిక దేహములో ఉండగా లైంగికవాంఛ, ఆహారం, వస్త్రాలు మరియు భద్రత లాంటి ఇతర అవసరతలు కలిగియుంటాము. ఈ అవసరతల కొరకు కూడ యేసు- సంపూర్ణమైన ప్రణాళికలను ఇచ్చాడు (మత్తయి 6:32; 1 కొరింథీ. 7:9). యాకోబు 4:1-4లో మన సహజ అవసరతల కొరకు తృప్తిని వెదకుటలో యాకోబు సమస్యలో పడుతున్నాడు.

**C.** ప్రస్తుత పాఠం గురించి ఆలోచించవలసిన కొన్ని ప్రశ్నలు

1. 2-4 మరియు 13-15లో ఆలోచనల మధ్య ఏదైె సంబంధం ఉంటే, ఆ సంబంధం ఏమిటి?
2. మేము దేవుని చేత కీడు విషయమై శోధింపబడ్డాము అని కొందరు ఎందుకు చెబుతారు?
3. దయచేసి ఆదికాండము 3:22 మరియు 1 కొరింథీ. 15:45-49 చదవండి. ఆదాము హవ్వలు పాపము చేసినందున మన మానసిక బుద్ధిలో భాగంగా మనమేమి కలిగియున్నాము? పరిపక్వత చెందిన ప్రజలందరూ ఎందుకు పాపం చేస్తారు? రోమా 5:12-14 చూడు.
4. క్రైస్తవుల శోధనలు పాపానికి జన్మనిచ్చినప్పుడు; సమస్యకు మూలమేమిటి?
5. క్రైస్తవునిలో ఏ రెండు విషయములు కలిసికొని పాపమునకు జన్మనిస్తాయి?
6. "మరణము దేవుని నుండి ఎడబాటు" అను నిర్వచనమును దాటిపోయి, పాపము "సంపూర్ణమై నప్పుడు" మరణము ఎలా తెలియపరచబడుతుంది? యాకోబు 1:21 మరియు మార్కు 7:20-23 చదవండి.